క్లుప్తంగా

ఆటవస్తువులు, శానిటరీ సామగ్రి రాక



సామగ్రిని పరిశీలిస్తున్న ఎంఈఓ కుశలవదొర

మధురపూడి: ప్రభుత్వ పాఠశాలలకు పంపిణీ చేయాల్సిన ఆటవస్తువులు, శానిటరీ మెటీరియల్ కోరుకొండ మండలం కాపవరంలోని ఎంఈఓ కార్యాలయానికి చేరాయని, త్వరలో వంట పాత్రలు కూడా వస్తాయని ఎంఈఓ టి.కుశలవ దొర తెలిపారు. కార్యాలయానికి చేరిన సామగ్రిని బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. నాడు – నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు.

అన్నసమారాధన



అన్నదానం ప్రారంభించిన ఏఎంసీ మాజీ చైర్మన్ సుబ్బారెడ్డి

బిక్కవోలు: స్థానిక లక్ష్మీ గణపతి ఆలయంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఏఎంసీ మాజీ చైర్మన్ జంగా వీర వెంకట సుబ్బారెడ్డి ప్రారంభించారు. మూడోరోజు బుధవారం బిక్కవోలు గ్రామానికి చెందిన వ్యాపారవేత్త, వైఎస్సార్ సీపీ నాయకులు దిగవల్లి వెంకటేశ్వరరావు, రామలక్ష్మి, బోడా రాంబాబు సునీత దంపతులు ఏర్పాటు చేశారు. సుమారు 10వేల మంది అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయం అభివృద్ధి కమిటీ చైర్మన్ తమ్మిరెడ్డి నాగశ్రీనివాస్ రెడ్డి, ఆలయం ఈవో రామలింగ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సిరిగంధం

బిక్కవోలు: కొంకుదురు గ్రామంలోని గణపతి నవరాత్రులు భాగంగా మార్కెట్ సెంటర్ వద్ద సిరిగంధం నాటిక అలరించింది. మంగళవారం రాత్రి పాలమూరు శ్రీ శారద కళానికేతన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ నాటిక డబ్బు తప్ప ఇంకేమీ లోకంలో గొప్పది లేదనుకునే తండ్రి.. డబ్బు కన్నా మానవతా విలువలు గొప్పవని భావించే కొడుకుల మధ్య జరిగిన సంఘర్షణ చక్కగా ప్రదర్శించారు. ఈ నాటికలో తాడి సుబ్బారెడ్డి, కర్రి రామారెడ్డి, శ్రీజ, శ్రీ లేఖ, చిన్నం వెంకట కృష్ణారెడ్డి, దావలి శ్రీనివాస్ తదితరులు నటించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు చిన్నం వీరభద్రారెడ్డి ఏర్పాటు పర్యవేక్షించారు.

క్రీడాకారుల ఎంపిక



ఎంపికైన కబడ్డీ బాలికల జట్టు

అనపర్తి: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బుధవారం బాలికల అండర్ 14, 17 విభాగంలో ఖోఖో, కబడ్డీ, యోగ, షటిల్ బ్యాడ్మింటన్, టెన్నికోయిట్, వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్ పోటీలు, నియోజకవర్గ స్థాయి జట్టుకు క్రీడాకారుల ఎంపికలు నిర్వహించారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలో వివిధ పాఠశాలలకు చెందిన మొత్తం 320 బాలికలు ఈ పోటీలకు హాజరైనట్టు స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పి.శ్రీనివాసరెడ్డి తెలిపారు. అలాగే ఈ నెల 25, 26 తేదీల్లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్థాయి క్రీడాకారుల ఎంపికలు నిర్వహించనున్నారు.

సామిత్ర సర్వే పరిశీలన

బిక్కవోలు: సామిత్ర సర్వే వేగవంతం చేయాలని జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్ అధికారి పి.లక్ష్మణరావు అన్నారు. బుధవారం ఆయన మండలంలోని పందలపాక, కొంకుదురు, బలభద్రపురం గ్రామాల్లో సామిత్ర సర్వేను పరిశీలించారు. లక్ష్మణరావు మాట్లాడుతూ జిల్లా ఇప్పటికే 16 గ్రామాల్లో సర్వే పూర్తయిందన్నారు. తొస్సిపూడి గ్రామంలో పూర్తియిందని, ఆరికరేవుల, మెళ్లూరు చివరి దశకు వచ్చిందన్నారు. ఇంకా మిగిలిన గ్రామాల్లో సర్వే జరుగుతుందని తెలిపారు. ఈవోపీఆర్డీ బి.భవాని, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, సచివాలయం డీఏ సూరిశెట్టి సురేష్, సర్వేయర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో వ్యక్తిపై దాడి

సీతానగరం: మండలంలోని వంగలపూడికి చెందిన 35 ఏళ్ల తాతూరి బంగ్రారాజుపై కుటుంబ కలహాలతో భార్య, బావమరిది, మావయ్య దాడి చేసి, తీవ్రంగా గాయపర్చారు. బుధవారం రాత్రి 9.30 గంటల సమయంలో బంగార్రాజు ఇంటి వద్ద కుటుంబ గొడవ జరిగింది. ఈ నేపథ్యంలో భార్య ధనలక్ష్మి, బావమరిది బాలకృష్ణ, మావయ్య వెంకట్రావు కొడవలి, గొడ్డలితో వచ్చి బంగార్రాజు పీకను కోయడానికి ప్రయత్నించారు. అలాగే గొడ్డలితో తలపై కొట్టగా బంగార్రాజుకు తీవ్ర గాయమైంది. వెంటనే అతడు సీతానగరం పోలీస్ స్టేషన్‌కు రాగా, 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. ఈఎంటీ ఎస్.సునీత, పైలెట్ జి.విజయ్ కుమార్ ప్రథమ చికిత్స అందించి, రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బంగార్రాజు పరిస్థితి విషమంగా ఉందని సమాచారం.

పల్లె ముంగిటకు రక్షిత నీరు

- గోదావరి జలాలను పంపిణీ చేస్తున్న సత్యసాయి పథకం
- సుమారు 3 లక్షల మందికి లబ్ధి



పురుషోత్తపట్నంలో సత్యసాయి తాగునీటి పథకం

సీతానగరం: పురుషోత్తపట్నంలోని సత్యసాయి తాగునీటి పథకం ద్వారా చుట్టుపక్కల 74 గ్రామాలకు రక్షిత గోదావరి జలాలను పంపిణీ చేస్తున్నారు. 2006లో ఏర్పాటు చేసిన ఈ పథకం ద్వారా దేవీపట్నం, గోకవరం, సీతానగరం, కోరుకొండ, రాజానగరం మండలాల్లోని 74 గ్రామాలకు చెందిన సుమారు మూడు లక్షల మందికి రక్షిత తాగునీరు సరఫరా అవుతోంది. ఈ పథకంలో 43 మంది కార్మికులు పనిచేస్తున్నారు. వీరందరూ షిఫ్ట్‌ల వారీగా విధులు నిర్వహిస్తారు.

లిఫ్టుల ద్వారా నీటి పంపిణీ

పురుషోత్తపట్నంలో సత్యసాయి పథకం వద్ద శుద్ధి చేసిన నీటిని పలు లిఫ్టుల ద్వారా అందిస్తున్నారు. దీనిలో భాగంగా పురుషోత్తపట్నం పథకం వద్ద 16 మంది, రావిలంక లిఫ్ట్ వద్ద ఇద్దరు, ఇందుకూరిపేటలో ఆరుగురు, పంప్ హౌస్ వద్ద ఒకరు, కొత్తపల్లి పంప్ హౌస్ వద్ద నలుగురు, రంపయర్రంపాలెం ఒకరు, నరసాపురం పంప్‌హౌస్ వద్ద ముగ్గురు, కోరుకొండ లిఫ్ట్ వద్ద పది మంది కార్మికులు పనిచేస్తుంటారు. పురుషోత్తపట్నంలో గోదావరిని ఆనుకుని ఉన్న ఇన్‌టేక్‌వెల్ నుంచి గోదావరి జలాలను మోటార్ల ద్వారా మెయిన్ ప్రాజెక్ట్‌కు పంపిస్తారు. అక్కడ శుద్ధి చేసిన జలాలను పంపుల ద్వారా గ్రామాలకు సరఫరా చేస్తారు.

ఫిల్టర్ నీరు తాగుతున్నాం



సత్యసాయి పథకం ద్వారా శుద్ధిచేసిన గోదావరి జలాలను తాగునీటిగా ఉపయోగించుకుంటున్నాం. గతంలో పంచాయతీ అందించే నీటిని తీసుకునేవాళ్లం. ఇప్పుడు ఫిల్టర్ అయిన నీరు తాగుతున్నాం. జలజీవన్ మిషన్ ద్వారా నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి శుద్ధి నీటిని అందించడానికి ఎమ్మెల్యే జక్కంపూడి రాజా చర్యలు చేపట్టారు.

– మన్నెల్లి వెంకట్రావు, చీపురపల్లి, సీతానగరం మండలం

సుమారు 3 లక్షల మందికి రక్షిత నీరు



పురుషోత్తపట్నంలో పథకం నుంచి శుద్ధి అయిన గోదావరి జలాలను లిఫ్టులకు పంపించి, అక్కడ నుంచి దేవీపట్నం ఏజెన్సీ గ్రామాలకు, అలాగే ఇతర మండలాలకు సరఫరా చేస్తున్నాం. ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేసి, వాటర్ ట్యాంకులను నింపుతాము. వాటిని గ్రామాల ప్రజలు తాగునీటిగా తీసుకుంటారు. ఈ ప్రాజెక్టు పరిధిలో మూడు లక్షల మందికి గోదావరి జలాలను అందిస్తున్నాం.

– కట్టుమూరి వీరబాబు, ప్రాజెక్టు ఆపరేటర్, రావిలంక, దేవీపట్నం మండలం

సంక్షేమ పథకాలతో అన్ని వర్గాలకు మేలు

- ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి
- బలభద్రపురంలో ఆరో రోజు గడప గడపకూ మన ప్రభుత్వం



బలభద్రపురంలో పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణరెడ్డి

బిక్కవోలు: రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అములు చేస్తున్న సంక్షేమ పథకాలతో అన్ని వర్గాలకు మేలు జరుగుతోందని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. బుధవారం ఆయన బలభద్రపురం గ్రామంలోని ఆరో రోజు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో రూ.21లక్షలతో నిర్మించిన వెలెనెస్ సెంటర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహా మండలి కమిటీ అధ్యక్షుడు నల్లమిల్లి వెంకటరెడ్డి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గం ప్రచార కమిటీ అధ్యక్షుడు రొంగల అప్పాజీ, గ్రామ సర్పంచి బుంగా రామారావు, కాపవరం సర్పంచి సత్యంశెట్టి వెంకట రమణ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పోతుల ప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీ మేడపాటి ఆనందరెడ్డి, చిన్నం వీరాఘవరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు ఎస్‌వీవీ సత్యనారాయణరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

రుద్రాక్ష గణపతిని దర్శించిన ఆర్డీఓ



వినాయకుని విగ్రహం వద్ద సర్పంచి చినబాబు, ఆర్డీఓ సత్యనారాయణ

పెదపూడి: రామేశ్వరం గ్రామంలో సుమారు 15 అడుగుల ఎత్తులో రుద్రాక్షతో తయారు చేసిన వినాయకున్ని కాకినాడ ఆర్డీఓ ఎస్.వీ.వీ.సత్యనారాయణ బుధవారం దర్శించుకుని పూజలు చేశారు. ఆయనకు గ్రామ సర్పంచి కొటికలపూడి చినబాబు ఆధ్వర్యంలో స్వాగతం ల పలికారు. శాలువ కప్పి, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు గాజుల మణికంఠ, గంగమళ్ల సుబ్రహ్మణ్యం, కొటికలపూడి గోపి తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి
- నూతన పీఏసీఎస్ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు తదితరులు

పెదపూడి: రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. ఏపీత్రయం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(పీఏసీఎస్) ఆవరణంలో రూ.48 లక్షలతో నిర్మించిన నూతన భవనాన్ని ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా డీసీసీబీ బ్యాంక్ చైర్మన్ ఆకుల వీర్రాజు బుధవారం ప్రారంభించారు. పీఏసీఎస్ చైర్మన్ గుండా ఈశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో 275 మంఇకి ఇళ్ల పట్టాలు, అర్హత కలిగిన మహిళలకు కాపు నేస్తం పథకం అందించారన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా గ్రామంలో పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.35వేలు ఇన్సురెన్స్ అందజేశారన్నారు. ప్రజలంతా మళ్లీ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. చైర్మన్ ఆకుల వీర్రాజు మాట్లాడుతూ పీఏసీఎస్‌ల నుంచి రైతులకు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జనరంజక పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌ను రెండోసారి ముఖ్యమంత్రిగా గెలిపించాలన్నారు. అనంతనం గుండా ఈశ్వరరావు అధ్వర్యంలో ఎమ్మెల్యే, చైర్మన్లకు శాలువాలు కప్పి గజమాల వేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డీసీసీబీ బ్యాంక్ నోడల్ అధికారి తిరుమల శ్రీ,చీఫ్ మేనేజర్ వల్లూరి సునీత, సీఈఓ దేవిశెట్టి ఎం.ఎం.శ్రీనివాసు, సర్పంచి అడబాల అనురాధ, ఎంపీటీసీ సభ్యురాలు పెండెం జ్ఞాన ప్రసూన, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వరరావు, సర్పంచుల సమాఖ్య నియోజకవర్గ అధ్యక్షుడు కొటికలపూడి చినబాబు, డైరెక్టర్లు నక్కా రాజు, గొల్లపల్లి జగన్నాథం పార్టీ గ్రామ కన్వీనర్ పెండెం వీరబాబు, కర్రి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

'జగనన్నకు చెబుదాం'తో వినతుల తక్షణ పరిష్కారం

- కలెక్టర్ మాధవీలత
- అనపర్తిలో నిర్వహించిన జేకేసీలో 154 అర్జీల స్వీకరణ



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ మాధవీలత, జేసి తేజ్ భరత్, ఆర్డీఓ చైత్రవర్షిణి, ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి

అనపర్తి: ప్రజా సమస్య తక్షణ పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం జగనన్నకు చెబుదాం(జేకేసీ) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు కలెక్టర్ కె.మాధవీలత అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని స్థానిక ఎస్ఎన్ఆర్ కల్యాణ మంటపంలో బుధవారం నిర్వహించారు. మండల స్థాయిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాధవీలత, జేసీ తేజ్ భరత్, ఆర్‌డీఓ చైత్రవర్షిణి పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నపాటి సమస్యల పరిష్కారం కోసం మారుమూల ప్రాంతాలకు చెందిన ప్రజలు వ్యయప్రయాసలు పడుతూ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే స్పందన కార్యక్రమానికి రావాల్సిన అవసరం లేకుండా ఆయా మండలాల పరిధిలో వరుసగా ప్రతి బుధ, శుక్రవారాల్లో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. జేకేసీ పేరుతో ఇచ్చిన ప్రతి అర్జీ ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారని, ప్రజా విజ్ఞప్తులు నేరుగా సీఎం కార్యాలయానికి చేరేలా సాంకేతికతను అభివృద్ధి చేశారన్నారు. దీంతో ప్రజా సమస్యలను సీఎంవో పర్యవేక్షిస్తుండడంతో త్వరితగతిన సమస్యలను పరిష్కరించడాన్ని అధికారులు బాధ్యతగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ శాఖల అధికారులందరూ భాగస్వాములై ప్రజల నుంచి స్వీకరించిన వినతుల్లో అర్హత కలిగిన ప్రతి అర్జీని వారం రోజుల్లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. మండల పరిధిలో నిర్వహించిన జేకేసీలో 154 అర్జీలు స్వీకరించామని తెలిపారు. వీటి పరిష్కారం, ప్రగతిని పర్యవేక్షించేందుకు కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా సిబ్బందిని నియమించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాలనను ప్రజలకు చేరువ చేస్తూ జవాబుదారీతనంతో కూడిన పౌరసేవలు అందించడంపై సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టిసారించారన్నారు. దీనిలో భాగంగా జగనన్నకు చెబుదాం పేరుతో మరింత వేగంగా ప్రజాసమస్యల పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు, డీఎల్‌డీఓ పి.వీణాదేవి, డీఈఓ ఎస్.అబ్రహం, హౌసింగ్ పీడీ పరుశురామ్, డీఆర్వో జి.నరసింహులు, డీసీహెచ్ఎస్ డాక్టర్ ఎస్.సనత్‌కుమారి, డీఎంహెచ్ఓ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.మాధవరావు, ఆర్డీఓ కేవీ కృష్ణారావు, ఎల్డీయం డీబీ ప్రసాద్, డ్వామా పీడీ పి.జగదాంబ, డీవీఓ సత్యనారాయణ, డీఆర్డీఓ పీడీ సుభాషిణి, డీఎస్ఓ పి.విజయభాస్కర్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ బాలశంకర్, తహసీల్దార్ వై.సరస్వతి, ఎంపీడీఓ కె.హిమమహేశ్వరి, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

చరిత్రకారుడు జంగా గాంధీజీ మృతి



జంగా గాంధీజీ (ఫైల్)

బిక్కవోలు: గ్రామానికి చెందిన కవి, రచయిత, చరిత్రకారుడు జంగా గాంధీజీ (76) అనారోగ్యం బుధవారం మృతి చెందారు. ఆయన రాసిన కవితలు, రచనలు, కథలు, వివిధ పత్రికల్లో ప్రచురితమయ్యాయి. ఆయన చేస్తున్నా సేవలకు గురజాడ అప్పారావు మనమరాలు ఈయనకు గురజాడ ఫౌండేషన్ నుంచి అవార్డు కుడా అందించారు. ప్రముఖ చిత్రకారుడు సంజీవ్ దేవ్ అకాడమీ వ్యవస్థాపకులు వ్యవహరించారు. ఈయన మృతికి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి శేషారెడ్డి, ఏఎంసీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి, ఏఎంసీ మాజీ జంగా వీర వెంకట సుబ్బారెడ్డి, జెడ్పీటీసీ రొంగల పద్మావతి, సర్పంచి సపరెళ్ల సుమలత, ఉప సర్పంచి జంగా మురళీకృష్ణారెడ్డి, కొమరిపాలెం ఉపసర్పంచి కొవ్వూరి సత్యనారాయణ రెడ్డి, మండల క్లోషన్ సభ్యులు షేక్ ఉస్మాన్ బాషా తదితరులు సంతాపం తెలియజేశారు.

విధుల నుంచి వలంటీర్ తొలగింపు

సీతానగరం: వంగలపూడి గ్రామ వలంటీర్ రాచర్ల నాగేంద్రను విధుల నుంచి తొలగిస్తూ ఎంపీడీవో కె.రమేష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 17న నాగేంద్ర మద్యం తాగి సచివాలయానికి వచ్చి సిబ్బందితో గొడవపడ్డాడు. రెండు మోనిటర్లు, ప్రింటర్లు, కంప్యూటర్లను ధ్వంసం చేశాడు. ఈ నేపథ్యంలో ఈనెల 19న పంచాయతీ కార్యదర్శి ఆర్ సుజాత వలంటీర్ నుంచి ప్రభుత్వం అందించిన ఫోన్, బయోమెట్రిక్ డివైజ్‌లను స్వాధనం చేసుకుని, సీతానగరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం ఎంపీడీవోకు నివేదిక అందించారు. సచివాలయంలో ధ్వంసమైన కంప్యూటర్లు, సామగ్రి విలువ రూ.50 వేలు ఉంటుంది. కార్యదర్శి సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్సై సమర్పణరావు తెలిపారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

అనపర్తి: వార్షిక మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు, మధ్యాహ్నం 3 నుండి 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు రాజమహేంద్రవరం ఈఈ దాట్ల శ్రీధర్‌వర్మ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక పాతవూరు ధరణికోట శివాలయం, తహసీల్దార్ కార్యాలయం, బోనస్ వీధి, కెనాల్ రోడ్డు, మార్కెట్, శేషగిరిరావుపేట, బుల్లియ్యగారి తోట తదితర ప్రాంతాల ప్రజలు సహకరించాలని కోరారు.

మహిళలకు పెద్దపీట



జిల్లా మహిళ సంక్షేమ సంఘం చైర్మన్ రొంగల పద్మావతి

బిక్కవోలు: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్ల క్రితమే మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశారని జిల్లా మహిళ సంక్షేమ సంఘం చైర్మన్, రొంగల పద్మావతి అన్నారు. బుధవారం ఆమె కొంకుదురు గ్రామంలోని మాట్లాడుతూ పార్లమెంట్‌లో మహిళా బిల్లు ఇప్పుడు చర్చిస్తున్నారన్నారు. రాష్ట్రంలోని నాలుగేళ్ల ముందే సీఎం జగన్ మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యమిచ్చారన్నారు. ప్రతి సంక్షేమ పథకం మహిళల పేరు అందిస్తున్నారు. నేడు ఎన్డీయే ప్రభుత్వం మహిళా బిల్లు ఆమోదం కోసం ప్రవేశపెట్టడం అభినందనియం అని తెలిపారు.

ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం

- డాక్టర్ జక్కంపూడి రాజశ్రీ
- శ్రీరంగపట్నంలో వైద్యశిబిరం



శిబిరంలో వైద్యసేవలు అందిస్తున్న డాక్టర్ రాజశ్రీ తదితరులు

మధురపూడి: ప్రతి ఒక్కరూ ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఎమ్మెల్యే జక్కంపూడి రాజా సతీమణి, డాక్టర్ రాజశ్రీ అన్నారు. కోరుకొండ మండలం శ్రీరంగపట్నం హైస్కూల్లో బుధవారం జక్కంపూడి రామ్మోహనరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజశ్రీ మాట్లాడుతూ వైరల్ జ్వరాలు, జలుబు, దగ్గులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల కోసం ఈ శిబిరం ఏర్పాటు చేశామన్నారు. గ్రామీణ ప్రాంతవాసులకు ఆరోగ్యాన్ని అందించాలన్న లక్ష్యంతో శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. తన మామగారైన జక్కంపూడి రామ్మోహనరావు ఫౌండేషన్ పేరుతో ప్రజలకు సేవలందించడం సంతృప్తికరంగా ఉందన్నారు. శిబిరంలో సేవలందించడానికి రాజమహేంద్రవరానికి చెందిన 40 మంది వైద్యులు, జీఎస్ఎల్ మెడికల్ కాలేజీ డాక్టర్లు రావడాన్ని అభినందించారు. తొలుత దివంగత జక్కంపూడి రామ్మోహనరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీరంగపట్నం, మునగాల, కోటి, రాఘవపురం, కోటికేశవరం, బొల్లెద్దులపాలెం, గరగలంపాలెం గ్రామాలకు చెందిన 600 మంది వైద్యసేవలు పొందారు. కార్యక్రమంలో సర్పంచ్ మద్దాల పెద్ద అమ్మాజీ, వైఎస్సార్ సీపీ నాయకులు మద్దాల రమణ, తనకాల ప్రసాద్, కొయిదాల నానాజీ, గుత్తి రాము, ఎంపీటీసీ తనకాల నూకరాజు పాల్గొన్నారు.

నియోజకవర్గస్థాయి క్రీడలు ప్రారంభం



క్రీడల్లో ప్రతిభ చూపిన గుమ్మళ్లదొడ్డి హైస్కూలు విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

రాజానగరం: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో రెండు రోజుల పాటు జరిగే నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ టోర్నమెంట్ బుధవారం ప్రారంభమైంది. సీతానగరం, కోరుకొండ, రాజానగరం మండలాల నుంచి అండర్ 17, 14 విభాగాలలో సెలక్షన్స్ కోసం 300 మంది విద్యార్థులు పోటీ పడనున్నారు. వీటిలో ఎంపికైన వారు జిల్లా స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారని ఎంఈఓ 2 జ్యోతిప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ మండారపు సీతారత్నం, జెడ్పీటీసీ సభ్యుడు వాసంశెట్టి పెద వెంకన్న, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దూలం పెద్ద, మాజీ కన్వీనర్ మండారపు వీర్రాజు, సర్పంచ్ కుందేటి ప్రసాద్, ఉపసర్పంచ్ కొల్లి వీర్రాజు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ రాజ్‌కుమార్, ఆకుల శ్రీను, జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ ఎస్ఆర్‌కె స్వామి, హెచ్‌ఎం నాగమణి తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

గోకవరం: మండలంలోని గుమ్మళ్లదొడ్డి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు మండలస్థాయి ఎస్జీఎఫ్ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబర్చినట్టు హెచ్‌ఎం లక్ష్మీకాంతం, పీఎంసీ చైర్మన్ పి.చిన్ని బుధవారం తెలిపారు. అండర్ 14, 17 విభాగాల్లో త్రోబాల్, కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో 20 మంది విద్యార్థులు నియోజకవర్గస్థాయికి ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో విద్యార్థులను అభినందించి నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు. పాఠశాల పీఎస్ ఉపాధ్యాయుడు జి.శశిబాల విద్యార్థులను ప్రోత్సహిస్తూ ప్రయాణ ఖర్చుల నిమిత్తం రూ.3 వేలు అందజేశారు.

జగనన్న కాలనీలో వసతుల కల్పనకు కృషి

గోకవరం: మండలంలోని గుమ్మళ్లదొడ్డి జగనన్న కాలనీలో సమస్యలపై ప్రజాప్రతినిధులు సత్వరమే స్పందించారు. మంగళవారం కాలనీని సందర్శించిన ఎంపీపీ, ఎంపీడీఓలకు కాలనీవాసులు పలు సమస్యలను వివరించారు. దీనిలో ప్రధానంగా రోడ్డు నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ఎంపీపీ సుంకర శ్రీవల్లి సమస్యను స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు దృష్టికి తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే ఆదేశాలతో బుధవారం కాలనీలో గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకుడు సుంకర వీరబాబు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. నవరాత్నలు–పేదలందరికీ ఇళ్లు పథకంలో నిర్మిస్తున్న జగనన్న కాలనీల్లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నట్టు చెప్పారు. ఇళ్ల స్థలాలు మంజూరైన లబ్ధిదారులు త్వరగా ఇళ్లు నిర్మించుకోవాలన్నారు. సమస్యను వివరించిన వెంటనే స్పందించి గ్రావెల్‌రోడ్డు నిర్మాణం చేపట్టడంపై కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సమ్మెటి నాని, ఆకుల సుబ్రహ్మణ్యం, దాసరి విష్ణు, కార్యదర్శి రమణకుమారి, పార్టీ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

గణపతికి ప్రత్యేక పూజలు



ఎల్ఎన్‌పురం పల్లపు వీధిలో వినాయకుడికి పూజలు చేస్తున్న అర్చకులు

పెదపూడి: జి.మామిడాడ గ్రామం ఎల్ఎన్‌పురంలోని పల్లాపు వీధిలో గజానన స్వామి ఆలయంలో లక్ష్మీగణపతి హోమం, పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ పూజల్లో ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి పాల్గొని పూజలు చేశారు. బాలగజానన ఉత్సవ కమిటీ, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. పెదపూడి గ్రామంలోని ఊర చెరువు యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణపతిని ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి ఆదిలక్ష్మి దంపతులు దర్శించుకున్నారు.

బైబై గణేశా..



పందలపాకలో గ్రామోత్సవం

బిక్కవోలు: గణేశ్ నవరాత్రుల్లో భాగంగా పందలపాక గ్రామంలోని దేవాంగులు వీధులో ఏర్పాటు చేసిన గణనాథుడు మూడో రోజు నిమజ్జనం చేశారు. బుధవారం స్వామివారి ప్రత్యేక పూజలు చేసి, అనంతరం గ్రామోత్సం చేశారు. అనంతరం తుల్య భాగం నదీ తీరన స్వామివారి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలోని చిన్నారులు, మహిళలు పాల్గొన్నారు.

శ్రీరంగపట్నం హైస్కూల్ తనిఖీ

మధురపూడి: కోరుకొండ మండలం శ్రీరంగపట్నం హైస్కూల్‌ను ఉపవిద్యాశాఖాధికారి వీవీవీఎస్ఎన్ఎస్‌బీఎల్ నారాయణ బుధవారం తనిఖీ చేశారు. ఆయనతో మండల విద్యాశాఖాధికారి టి.కుశలవదొర ఉన్నారు. ఈ సందర్భంగా తరగతి గదుల్లోని విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. ఐఎఫ్‌పీ ప్యానల్ వినియోగం, టోఫెల్ విద్యాబోధన గురించి అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజనాన్ని తప్పకుండా తినాలన్నారు. నాడు – నేడు పనుల పురోగతిపైనా ఆరా తీశారు.